


# జలంధర

## - లత -

హస్తినాపుర రాజవీధుల సౌందర్యానికి ఆశ్చర్యపోయిన జలంధర వందలమంది రాజకుమారుల సుందర దేహ లహరికి విస్తుపోయిన ఆకాశరాజ దుహితకర్మలూ అపర కర్మలూ తప్ప ఆట్టే ఎరుగని కాశీకీ మృగమద కస్తూరినీ, కౌముదిలాటి కర్పూరాన్నీ, పుష్పలావికలు మార్గముల వెంట కవిత్వంతో గూడిన వచనాలతో అమ్ముతున్న విధానాల్లోని అందాన్నీ చూసి తెల్లబోయి తరువాత ఎర్రబడి కపోలములు ఎర్రబడగా కందిన పెదవులు అదురుతుండగా అక్కవంక చూసింది.

భానుమతి కూడా మొదటిసారి అత్తవారింటికి రావటం, చెల్లెలి పరిస్థితికి ఆమె పరిస్థితి ఎంత మాత్రం భిన్నంగా లేదు. యిట్టి మహానగర మొకటి భారతదేశపు రాజధానియని వినుటయే తప్ప చూడ లేదు. తన అదృష్టవశమున కురువంశముకు కోడలై రారాజు దుర్యోధనునకు భార్యయై రాజోచితమైన ఆరు గుర్రములు లాగుతున్న రథముతో పురజనులు చేయు అభివాదములు స్వీకరిస్తూ, వింతలు చూస్తూ ముందు గుర్రంమీద వెడుతున్న సుయోధనుని సుందర రూపం మనస్సున కవధిలేని సంతృప్తిని ప్రసాదిస్తుండగా కాశీ రాజ్యమునకూ, యీ మహానగరమునకూ యింత భేదమేల వచ్చినది? యీ కురు వంశీయులు దేశమున నున్న ధనరాసుల నన్నిటినీ యీ పట్టణమునకే పెట్టినట్లున్నారు. అనుకుంటూ భర్తమీద నుంచి ఊడిరాని చూపులు ముళ్ళు పెరికినట్లు పెరికి చెల్లెలు వంక చూసింది.

చెల్లెలి చూపు కూడా ఒక సుందర యువకుడి మీద పాదుకొనిపోవుట గ్రహించి ఎవరతడు అని పరీక్షగా చూసినది. ఆతడు కుంతీపుత్ర ద్వితీయుడు. తన భర్త కన్న సుందరుడు. మినుమిక్కిలి కృష్ణుని మేనత్త కొడుకు. అందుకని ఔద్ధత్యంతో

పాటు కొంత సౌకుమార్యం కూడా అతనిలో కనపడుతున్నది. చెల్లెల్ని మెల్లిగా మోచేతితో పొడిచినది.

పుర పురంధ్రీమణులూ, యువతులూ స్తనవల్కలములు జారి కుంకుమ పూతలు అదొక సౌందర్యమును వెలార్చుచుండగా ఆ రాజకుమారద్వయమును చూచుచుండిరి.

దుర్యోధనుడు ఉల్లాసముగనే ఉన్నాడు గాని భీమునకు మాత్రము ఒదినగారి ప్రక్కన కూర్చున్న ఆ బాలిక మీదకే హృదయము వెనుకకు చూచుచున్నది. ఆమె తనకు యుగయుగాల ప్రేయసివలె తోచుచున్నది. అసూయాపరుడైన దుర్యోధనుని ఆమెను గురించి అడుగుటకన్న తెలివితక్కువదనము మరొకటుండబోదు. అప్పటికే గుర్రాన్ని ఒక విన్యాసము చేయించి తిరిగి చూసినాడు.

"అహో! ఏమి యీమెరుపు. అయ్యారే! ఏమి యీ సొగసు! హసాదు! బాలికా హసాదు! రాజ్యమూ, రమణీ వీరభోజ్యములు. నిన్ను వదలను లే." అని కొంత సంతృప్తి పడినాడు.

శౌర్యమే తప్ప సౌకుమార్యము ఎరగని అతని హృధయము నాగాస్త్రము వలె చురుకుగా వున్న ఆ బాలను సంధింపవలెననీ, అభినందించవలెననీ, ఆనందింపవలెననీ గట్టి న్నిర్ణయము....కృష్ణునిపై ఒట్టిపెట్టి మరీ న్నిర్ణయము చేసుకున్నాడు.

భానుమతీ స్వయంవరమునుంచి కుంతీదేవిని చూచుటకు వచ్చుచున్న కృష్ణుడు భీముడు పడు యీ యాతన ఎన్నడో గ్రహించినాడు. పరమ శత్రువునైన భీమ, దుర్యోధనులు తోడళ్లుళ్లు అగుదురా, విధి విధానము అట్లెయున్నట్లుంది అనుకున్నాడు కృష్ణుడు. పాంచాలీ స్వయంవరం పదిరోజుల్లోకి వచ్చింది (పాంచాలీ అంటేఅయిదురి భార్య కాదు పాంచాల దేశపు రాజపుత్రిక అని మాత్రమే అర్థం. అది దేశీయ సాంప్రదాయం). నదీ తీరమున యిద్దరు యువతులు గుఱ్ఱముల నధిరోహించి కళ్ళెములు లాగిపట్టి పక్కపక్కనే నడిపిస్తూ మాట్లాదుకుంటున్నారు. అందొక యువతి పాంచాలి, మరొక యువతి జలంధర.

"జలంధర! అక్క భానుమతి కెట్లున్నది!" అన్నది పాంచాలి. "ఏమి చెప్పమందువు సోదరీ! కాపురమునకు వెళ్ళిన అనంతరము బావ దుర్యోధనుని అభిజాత్యమునకు గురై గర్భముల వలన, గర్భస్రావముల వలన బలహీనురాలైనది. మరల యిప్పుడు గర్భము. ప్రసవించురోజులు కూడా నేమో" అన్నది జలంధర.

"సరిలే. కామోపభోగముల అస్తవ్యస్తములకు హస్తిన పెట్టింది పేరు గదా. అంతమంది రాజకుమారులు అచ్చుపోసిన ఆంబోతులవలె తిరుగుతుండగా... పారపడితిని" అన్నది పాంచాలి.

## ప్రముఖుల ఛలోక్తులు!

ఒకసారి నెహ్రూజీ మద్రాసు, ట్రావెన్‌కూర్, కొచ్చిన్ రాష్ట్రాల్లో పర్యటిస్తూ పుదుక్కొట్టై (అప్పట్లో తమిళనాడులో కలిసి వుంది) ప్రవేశించబోయారు. వెంటనే ఆయన కారును, ఆయన వెంట వస్తున్న అనేక కార్లను పోలీసులు ఆపారు. ఒక పోలీసు ఆఫీసర్ నెహ్రూ వద్దకు వచ్చాడు.

"మీరున్న కారు గానీ, మీ బృందం వున్న కార్లుగానీ పుదుక్కొట్టైలోకి వెళ్లడానికి వీల్లేదు. ఇది మా పై అధికారుల ఉత్తర్వు!" అన్నాడు.

అది విని పండిట్‌జీ చిరునవ్వుతో కారు నుంచి దిగి వేగంగా అడుగులు వేస్తూ పుదుక్కొట్టై వైపు వెళ్లసాగారు. ఆయన వంక పోలీసాయన తెల్లబోతూ చూడసాగాడు.

జవహర్ నవ్వుతూ అన్నారు–"మీ ఆఫీసర్ల ఉత్తర్వు ప్రకారం నా కారు, నా బృందం వున్న కార్లు ఇక్కడే ఆగిపోతాయి! నా అనుచరులు, నేను మాత్రం పుదుక్కొట్టై వెళ్తాం! అక్కడ జనం నా ఉపన్యాసం కోసం ఎదురు చూస్తూ వుంటారు"

దిగ్భ్రాంతి చెందిన పోలీసు ఆఫీసర్ నోట మాట రాక జవహర్ వంక చూస్తూ నిలబడ్డాడు. వెంటనే నెహ్రూజీ అతని భుజం మీద తడుతూ "నేను నీకు ఏ విధంగాను ఇబ్బంది కలిగించను. నా ఉపన్యాసం తర్వాత నన్ను, నా బృందాన్ని తిరుచురాపల్లి వెళ్లనివ్వు. మార్గ మధ్యంలో నేనెక్కడా పుదుక్కొట్టైలో దిగను" అన్నారు చకచక ముందుకు వెళ్తూ. అనుచరులందరూ ఆయన్ను అనుసరించారు.

కొడిమెల శ్రీరామమూర్తి

"అవును. రేపు బావ దుర్యోధనుడు నీ స్వయంవరమునకు వచ్చును కదూ. వరించెదవా ఏమి?"

"జలంధరా! యీ స్వయంవరము నాకేమో దుశ్శకునముగ దోచుచున్నది."

"నీవు యజ్ఞగుండమున పుట్టిన వరపుత్రికవు గదా. నీకు దుశ్శకునము లేమి?"

"యజ్ఞ గుండమున పుట్టితినో, జననీ జఠరమున ప్రభవించితినో ఆ మాయలేమిటో ఆ భగవంతునకే తెలియవలెను. బిగ్గరగా మాట్లాడే ప్రాప్తం కూడా లేదు."

"నీ తండ్రికినీ కురు కుమార గురువు ద్రోణాచార్యులకూ ఆగర్భ శత్రుత్వము కలదుగదా. అర్జునుడన్న నీ తండ్రికి కోపముండుట సహజము ఉద్ధతుడుగు మా బావ సుయోధనుడు మా అక్కకు తప్ప మరి ఏ స్త్రీకి నచ్చదు. అతని క్రూరత్వము తాతనీ మేనమామలనూ చంపుటలోనే జగత్తు కంతకునూ తెలిసినది. అట్టివానిని ఎవరు కోరుదురు" అన్నది జలంధర.

ఇంతలో దూరమున గుఱ్ఱపుడెక్కల చప్పుడు వినిపించినది. కన్యల ముఖములు వికసించినవి. ఆ వచ్చినది శ్రీకృష్ణుడు. వస్తూనే గుఱ్ఱమును దిగి పాంచాలీ జలంధరలను చూచి చిరునవ్వు నవ్వి "యికనైనా గుఱ్ఱములను దిగండి. త్వరలో పెళ్ళికూతుళ్ళు కాబోతున్నారు. అందులో తోడుకోడళ్ళు కాబోవుతున్నారు" అన్నాడు.

పాంచాలి దిగులుగా "కృష్ణా! పరిహాసములాడుచుంటివా ఏమి? దుర్మార్గుడైన దుర్యోధనుడూ, మా నాయనకు శత్రువైన అర్జునుడూ, ఆ సూతపుత్రుడు కర్ణుడూ తప్ప యీ మత్స్యయంత్రపు శీలలు ఎవరూ విరగగొట్టలేరుటనా అందరూ చెప్పకొనుచున్నారు. అది నా ప్రారబ్దము కాదందువా? అర్జునుడు, అతని సోదరులూ అసలు జీవించి వుండిరా?"

"నీవేమనుకొనుచుంటివి?" అన్నాడు కృష్ణుడు.

"నీ దయ. . నా ఖర్మ ఇట్లుండగ! తప్పక బతికియే యుందురు. యీ కురుకుల కుమారులకన్న ఒక సద్బ్రాహ్మణుని వివాహము చేసుకొని అతను తెచ్చు భిక్షాన్నముతో జీవించుట నాకు యిష్టము. అందు శాంతియున్నది. స్త్రీ స్వామ్యమున్న యీ భారతదేశంలో యీ కొత్తరకపు చాపల్య మరలేమి ? వానిని ఛేదించుట ఏమి? అట్టి వారిని స్త్రీ వరించుట ఏమి? చాపలను కొట్టుటలో మత్స్యకారులు ప్రసిద్ధులు కదా. ఒక మత్స్యకారుని వరింపమందువా ఏమి? అదైననూ ఫరవాలేదు. అతని పడవ నడుపుతూ సుఖముగా బ్రతుకువచ్చును." అన్నది పాంచాలి.

అంతవరకూ మౌనముగా వున్న జలంధర "అక్కా! మన యిద్దరి ఉద్దేశములూ ఒక మాదిరగనే ఉన్నవి" అన్నది. కృష్ణుడు నవ్వి "పోనీ జలంధరా! మీరిద్దరూ ఒకరినే వివాహమాడిన సరిపోవునేమో. బహు భార్యాత్వము హుభర్తృత్వములు పరిపాటియేకదా. తప్పేమి?" అన్నాడు. "పల్లెవాడైనచో పడవ నడుపుట కొంచెము కష్టముకాని, బ్రాహ్మణుడైనచో వండనివంట, దొరకని బట్ట దొరకును" అన్నది జలంధర.

"సగం తథాస్తు" అన్నాడు కృష్ణుడు.

"యీ ఆశీర్వాదమునకు అంతరార్థమేమిటి కృష్ణా" అన్నది పాంచాలి.

"అయిననూ అన్న స్వయం వరమునకు వచ్చుట దేనికి?" అన్నది జలంధర.

"మీ యిద్దరినీ అర్ధ బ్రాహ్మణునకిచ్చి పెండ్లిచేయుటకు" అని నవ్వినాడు కృష్ణుడు.

"జలంధరా! పడవ నడుపుట శ్రమ. అందువేమి? యీ కురుకుల గుంపునకు తాత శంతనుడు పడవలోని పల్లెయువతి వెంటపడినాడు. ఆ పల్లె యువతి అదివరకే బిడ్డ తల్లి. ఆవిడే అవ్వ సత్యవతి. మనమూ కొంపకే కోడళ్ళముగునట్లున్నది




చూస్తే. కృష్ణా మేమిద్దరమూ పల్లెవాడినో, బ్రాహ్మణునో ఒకరినే చేసికొందుముకాని అర్ధ బ్రాహ్మణుని ఆశీర్వచనమేమి? అందు అంతరార్థమేమి? కొంప తీయనుంటివి కదా దామోదరా!" అన్నది పాంచాలి.

"అక్కా! నీ తండ్రి రాజునకుగాని నిన్ను యీయడు. నా అన్న రాజునకుగాని నన్ను యీయడు. బాణవిద్య నేర్చినవాడే చాపలవల ఛేదకుడగును. కనక అటు పల్లెవాడు, యిటు బ్రాహ్మణుడు మనకు భర్త అగు అవకాశము లేదు. యీ కురుకులమున నీ తండ్రి శత్రువు అర్జునుడు బ్రతికి యుంటని కొంత నయము. యిద్దరమూ వానినే కట్టుకొందము" అంది నవ్వుతూ జలంధర.

"జలంధరా! భీమసేనుడొక రాక్షసికి పుత్రదానము చేసినాడట. వింటివా?" అన్నాడు కృష్ణుడు కొంటెగా.


"అది ప్రత్యేకముగా జలంధరకు చెప్పటలో నీ ఉద్దేశమేమి?" అన్నది పాంచాలి.

"యిప్పటికి ముగ్గురయినారు."

"అనగా?"

కృష్ణుడు నవ్వుతూ నీ తండ్రి రాజునకు తప్ప మరియొకనికి యీయడు. నీకు కురుకుల యువకుడుకాని కన్యావరంమునకు సరిపోడు. కనుక మరియొకడు చాపల పెట్టెను ఛేదించన వాణ విద్య తెలిసినవాడే కనక వాడు తప్పడు. మిగిలిని యిద్దరూ అగస్త్య భ్రాతలే. వారు వున్ననూ సరియే లేకపోయిననూ సరియే. పోనీ ఉండనిమ్ము. తల్లిలేని పిల్లలు" అన్నాడు

"మాధవా! నీ మరుదులు బ్రతికియే యుండురా



ఏమి?" అన్నది పాంచాలి.

కృష్ణుడు జలంధర వంక కొంటెగా చూస్తూ "పాంచాలీ? యీ నీ చెల్లెలు కాశీనుంచి వస్తూ ఒక సుందర బ్రాహ్మణ యుకుని చూచి యత్కించత్ చలించినది. అతడు పాత చుట్టమేలే" అన్నాడు.

"కృష్ణా! కొంపతీస్తివి కదయ్యా. ఆ బ్రాహ్మణుని నా క్కూడా కట్టెదెవా ఏమి?" అన్నది మహా సౌందర్యమైన కన్నులు మరింత మెరువులు కురిపిస్తుండగా.

"సృష్టిలో విచిత్రము చూసితివా. మీ యిద్దరూ సవతులూ తోడికోడళ్ళు కూడా అగుదురేమో. అవ్వ సత్యమ్మ కంటే ఆరాకులు ఎక్కువే చదివితిరి" అన్నాడు కృష్ణుడు.

"ఇంత తెరచాటు వాతెరలేమిటయ్యా, ఉన్నది ఉన్నట్లు చెప్పుము" అన్నది పాంచాలి.

"చాపలిమరత తెగగొట్టు మొనగాడెవడో చెప్పు అన్న" అన్నది జలంధర.

"పాంచాలి నడుగుము. విప్పి చెప్పును. వివరములు తెల్పును. మరి పోయివత్తునా" అన్నాడు మాధవుడు.

"అన్నా! ఆగుము రాక్షసికి పుత్రదానము చేయుటేమి?" చెప్పి పొమ్ము" అన్నది జలంధర. పాంఆలి ఆశ్చర్యముగా జలంధర వంక చూస్తూ "మధ్య నీకేమి బాధ? పాత చుట్టమని కృష్ణుడన్నది నిజము కాదుగదా" అన్నది. జలంధర "నాకు గాక బాధ మరెవరికమ్మా? మా అక్తో హస్తినాపుర రాజ తెరువున ధూర్త దుర్యోధనని పక్క ఒక సుందర యువకుడు కనిపించినాడు. అతనెవరో తరువత తెలుసుకొంటిని. యివ్వడు నీ స్వయం వరమున అతడుకూడా బ్రతికి యుండిన రావచ్చును. యీ చిహ్నములు చూడ అతడు బ్రతికియున్నట్లే తోచుచున్నది. అతడు నీ స్వయం వరమున గెల్చిన నీ సవతి నగుటకు నీ అనుమతి కావలెను." అన్నది జలంధర.

"ధూర్త దుర్యోధనుని ప్రక్క దుశ్శాసనడుఉ వుండను సహజముగా. కొంప ముంచి నీవు అతనిని ప్రేమించుట లేదు గదా."

"ప్రేమించుటకూ భాగము పంచుటకూ నాకు అభ్యంతరము లేదుకాని మొన్న దారిలో చూచిన బ్రాహ్మణ యువకునికీ అతనికీ పోలికలు వున్నట్లు తోచుచున్నది" అన్నది జలంధర ఆలోచిస్తూ.

"యీ తోకలేనిపిట్ట కథ నీవే విప్పవలెను కృష్ణా! యిదంతా ఏమిటి?" అన్నది పాంచాలి.

"ఆ పిట్ట చాలా అందమైనది. చేపను ముక్కున కరచుకొని పోగలదు. చెప్పితిని గదా. మీరిద్దరూ సవతులు తోడుకోడళ్ళు అగుదురు. అంతకన్నా చెప్పటకు నాకు ఆజ్ఞలేదు" అన్నాడు శ్రీకృష్ణుడు.

"విశ్వరచన చేయు నీకు మరొకరి ఆజ్ఞ ఏమి మహాత్మా! పాండవులు జీవించి యుండిరని అనిపించుచున్నది. అవునా?" అన్నది పాంచాలి.

"సోదరా! సౌజన్యమూరతీ! నాడు హస్తినయుందునయూ, మొన్న మార్గమధ్యమున నేను చూసిన యువకుడు భీమసేనుడు కాదు గదా. మధ్య రాక్షసికి సంతాన దానమేమి?" అన్నది జలంధర నవ్వుతూ.

"కౌరవకుల పాంసనులు యత్కించిత్ స్త్రీలోలురు. అందుకని రాక్షసికి పుత్ర సంతాన మొసగినాడు. దీనికి విచారమేల అతడే నీ భర్త అగుకాక. పాంచాలీ నీకు కూడా." అని నాడు.

పరమేశ్వరని వాక్యములకు పైన నున్న దేవతులు పుష్పవర్షము కురిపించిన్లుగా వర్షము ప్రారంభించినది.

పాంచాలీ జలంధరలకు అయిన రాగోదయము వలన ఒళళు పులకించినది.

